ప్రజాశక్తి

ఆదివారం 26 మార్చి 2023 | 8 పేజీలు



తిరుపతి

చిత్తూరు



ఎస్‌పికి వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నేతలు వి.నాగరాజు, కె.మురళి, టి.సుబ్రమణ్యం

చిందేపల్లిలో పోలీసు జోక్యాన్ని నివారించండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ / శ్రీకాళహస్తి

ఏర్పేడు మండలంలోని చిందేపల్లి గ్రామంలో ప్రజల హక్కులను హరించే రీతిలో ఉన్న పోలీసు జోక్యాన్ని నివారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి. నాగరాజు, కార్యదర్శివర్గసభ్యులు కందారపు మురళి, టి. సుబ్రహ్మణ్యం తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డిని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. శనివారం మధ్యాహ్నం ఎస్పీ పరమేశ్వర్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో సిపిఎం నేతలు కలిశారు. ఈ సందర్భంగా ఈసీఎల్ యాజమాన్యం (పూర్వపు లాంకో ఫ్యాక్టరీ) చిందేపల్లి గ్రామస్తుల పట్ల అనుసరిస్తున్న అప్రజాస్వామిక పద్ధతుల గురించి వివరించారు. 70 సంవత్సరాల చరిత్ర కలిగిన చిందేపల్లి రోడ్డుపై కంపెనీ యాజమాన్యం కబ్జాకు పాల్పడిందని తెలిపారు. చిందేపల్లి గ్రామస్తులు వినియోగిస్తున్న రోడ్డును కాదని గ్రామానికి దూరంగా ప్రత్యామ్నాయ రోడ్డును నిర్మాణం చేశారని దానిని వినియోగించమని వత్తిడి చేస్తున్నారని, అధికార పార్టీ అండదండలతో అమాయకులైన చిందేపల్లి ప్రజలపై యాజమాన్యం వేధింపులకు పూనుకుందని సిపిఎం నాయకత్వం ఎస్పీకి వివరించింది. తాముగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించబోమని, చట్టబద్ధమైన పద్ధతులకు కట్టుబడి ఉంటామని ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి నేతలకు హామీ ఇచ్చారు. ఈసీఎల్ యాజమాన్యం కార్మికుల పట్ల, చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజల పట్ల, యూనియన్ల పట్ల వ్యవహరిస్తున్న తీరును ఎస్పీకి నేతలు వివరించారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

చిందేపల్లి గ్రామస్తులకు మద్దతుగా వెళ్లి ల్యాంకో పరిశ్రమ ఆగడాలను ప్రశ్నించినందుకు జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కోటా వినుతను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సీపీఎం పట్టణ కార్యదర్శి గంధం మణి శనివారం ఒక ప్రకటనలో వాపోయారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడం, మహిళలన్న గౌరవం లేకుండా రోడ్లపై లాక్కెళ్లడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ల్యాంకో కర్మాగారానికి

2 లో

పన్నుల పెంపుపై కసరత్తు

రూ.395 కోట్లతో తిరుపతి కార్పొరేషన్ బడ్జెట్ ఆమోదం/నగరాభివృద్ధికి కృషి చేయాలి : ఎంఎల్ఎ భూమన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ. 395 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ తీర్మానాన్ని కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. తిరుపతి నగరాభివృద్ధికి ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి చెప్పారు. తిరుపతి నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం శనివారం ఎస్వీ యూనివర్సిటీ సెనెట్‌హాలులో మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన శనివారం జరిగింది. ప్రత్యేక ఆహ్వానితులుగా తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి హాజరయ్యారు. బడ్జెట్ తీర్మానాన్ని కమిషనర్ అనుపమ అంజలి ప్రవేశపెట్టారు. డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణ, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ నగర ప్రజల అభివృద్ధికి సరైన సమయంలో పన్నులు వసూలుతో పాటు, తిరుపతి కార్పొరేషన్‌కు ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి మాట్లాడుతూ రానున్న ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో రెవెన్యూ రాబడి 150 కోట్ల 27 లక్షలు, మూలధన రాబడి 238 కోట్ల 98 లక్షలు, ప్రస్తుత ప్రారంభ నిల్వ 6 కోట్ల 55 లక్షలతో కలిపి 395 కోట్లతో అంచనా వేసి కౌన్సిల్ ఆమోదం పొందిందన్నారు. మేయర్ శిరిష మాట్లాడుతూ శెట్టిపల్లి పంచాయితి తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్లో

విలీనం కావడానికి ప్రత్యేక కషి చేసిన ఎమ్మెల్యే భూమనకు, డిప్యూటీ మేయర్ అభినయ్‌కి కౌన్సిల్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్టాండింగ్ కమిటి సభ్యులు, కార్పొరేటర్ ఎస్.కె.బాబు మాట్లాడుతూ తిరుపతి నగరంలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు వున్నాయని వాటికి పన్నులు విధించడంతో కార్పొరేషన్‌కి ఆదాయం పెరుగుతుందన్నారు. దిగువ స్థాయి, మధ్య తరగతి ప్రజలు ఖాళీ స్థలాలను కాకుండా బడా స్థాయి వ్యక్తులకు చెందిన ఖాళీ స్థలాలకు పన్నులు ఖచ్చితంగా విధించాలని కోరడంతో డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు స్పందిస్తూ

2 లో

వేడుకగా సూర్యపూజోత్సవాలు

శిల్పకళా నైపుణ్యం..
వేదనారాయణస్వామి ఆలయం

2 లో

కలెక్టరేట్‌లో ఆదిమూలంను నిలదీస్తూ..

విద్యానందరెడ్డి ఆగడాలను అరికట్టాలి

ఆదిమూలంను నిలదీసిన బీఎన్‌కండ్రిగ ప్రజాప్రతినిధులు

తిరుపతి బ్యూరో : 'మా ఎంఎల్ఎ వైసిపి మండలాధ్యక్షులు విద్యానందరెడ్డా.. నువ్వా..' మాకు తేల్చాలి అని సత్యవేడు ఎంఎల్ఎ ఆదిమూలంను బిఎన్‌కండ్రిగ వైసిపి ప్రజాప్రతినిధులు నిలదీశారు. వైఎస్ఆర్ ఆసరా మూడో విడత పంపిణీ కార్యక్రమంలో భాగంగా రూ. 300 కోట్లు తిరుపతి జిల్లాకు కలెక్టరేట్ వేదికగా విడుదల చేశారు. ఈ నేపథ్యంలో విద్యానందరెడ్డి మండలంలో వైసిపి ఎంపిపిలను, సర్పంచులను ఎదగనీకుండా

2 లో

(తరువాయి భాగం)

పన్నుల పెంపుపై కసరత్తు

ఈ అంశంపై మాట్లాడాలని చెప్పడంతో కమిషనర్ అనుపమ స్పందిస్తూ పెద్ద స్థాయిలో వున్న ఖాళీ జాగాలను గుర్తించి పన్నులు విధిస్తామన్నారు. అదేవిధంగా ఖాళీ జాగా పన్నులు కట్టకుండా వుండే స్థలాలను రిజిస్ట్రేషన్ చేయవద్దని కోరుతూ సబ్ రిజిస్ట్రార్ వారిని కోరతామన్నారు. మరో కార్పొరేటర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరంలో అభివద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఇంటి నిర్మాణ దరఖాస్తులకు డెవెలప్‌మెంట్ చార్జీలు 14 శాతాన్ని ప్రభుత్వ నిబంధనలు మేరకు ఖచ్చితంగా వసూలు చేస్తే కార్పొరేషన్‌కి ఆదాయం పెరుగుతుందని చెప్పడంతో, తగిన ఆదేశాలు జారీ చేస్తామని మేయర్ డాక్టర్ శిరిష, కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. అధికారులు సునీత, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, తిరుమాలిక మోహన్, కె.ఎల్.వర్మ, సెక్రటరీ రాధిక పాల్గొన్నారు. బడ్జెట్ వివరాలను సభ్యులకు అర్థమయ్యేలా వివరించిన మేనేజర్ చిట్టిబాబును కౌన్సిల్ సభ్యులు అభినందించారు.

డిప్యూటి మేయర్ × టిడిపి కార్పొరేటర్

బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటి మేయర్ ముద్రనారాయణ, టిడిపి కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ మధ్య కొంతసేపు వాదులాడుకున్నారు. ముద్రనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు మహిళలను మోసం చేశారని విమర్శించడంతో టిడిపి కార్పోరేటర్ ఆర్‌సి మునికృష్ణ లేచి చంద్రబాబునాయుడు తిట్టడానికి పెట్టిన సమావేశం కాదని, ఇది బడ్జెట్ సమావేశంమని పేర్కొన్నారు. తిట్టడానికి ప్రత్యేక సమావేశం పెట్టుకోవాలని సూచించారు. దీంతో ఇరువురు కొంతసేపు వాదులాడుకున్నారు.

చిందేపల్లిలో పోలీసు జోక్యాన్ని నివారించండి

మద్దతుగా పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సిగ్గు చేటని మండిపడ్డారు.

జనసేన నేతలపై క్రిమినల్ కేసులు

జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటతో పాటు ఆమె భర్త కోట చంద్రబాబు, మరో తొమ్మిది మందిపై శ్రీకాళహస్తి గ్రామీణ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. చిందేపల్లె వాసులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి జనసేన పార్టీ వారు మద్దతు ప్రకటించారు. ఇందులో భాగంగా వినుత కోట, ఆమె భర్త కోట చంద్రబాబు మరికొంతమంది జనసేన నేతలు ఈసీఎల్ వద్దకు వెళ్లి నిరసన కార్యక్రమానికి దిగారు. ఈ సందర్భంగా జనసేన నేతలకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆందోళన విరమించక పోవడంతో జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోట, కోట చంద్రబాబుతో పాటు మరో తొమ్మిది మందిని పోలీసులు శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్కడ క్రిమినల్ కేసు నమోదు చేసిన తరువాత బుచ్చినాయుడుకండ్రిగ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఇక్కడ సాయంత్రం వరకు ఉంచుకుని సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. కాగా జనసేన నేతలు, చిందేపల్లె వాసులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంపై పలువురు ఖండించారు.

విద్యానందరెడ్డి ఆగడాలను అరికట్టాలి

ఏకఛత్రాధిపత్యంగా వ్యవహరిస్తున్నాడని, ఎంఎల్‌ఎకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదన్నది వారి బాధ. ఈ నేపథ్యంలో తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరవుతారని తెలుసుకుని కలెక్టరేట్‌కు అసమ్మతివాదులు విచ్చేశారు. మంత్రి ఆలస్యంగా రావడంతో ఎంఎల్‌ఎ ఆదిమూలంను ప్రజాప్రతినిధులు నిలదీశారు. ఆదివారం జరిగే మండల సర్వసభ్య సమావేవానికి తాము వచ్చేది లేదని తెగేసి చెప్పారు. వచ్చినా బాయ్‌కాట్ చేస్తామన్నారు. విద్యానందరెడ్డి ఆగడాలకు చెక్ చెప్పాలన్నారు. ఎంఎల్‌ఎను నిలదీసిన వారిలో ఎంపిటిసిలు మునికృష్ణయ్య, బాబురెడ్డి, రవి, రమణయ్య, ఉన్నారు.

ఏప్రిల్‌లోనే 'వందేభారత్' ఎక్స్‌ప్రెస్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఎపుడెపుడా అని ఎదురుచూస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ మొదటివారంలోనే పట్టాలెక్కనుంది. సికింద్రాబాద్ నుంచి తిరుపతి మధ్య ఈ రైలు నడపనున్నట్లు ఇదివరకే రైల్వేశాఖ ప్రకటించింది. అయితే ఎపుడెపుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. శ్రీవారి భక్తులకు, పర్యాటకులకు అందుబాటులోకి రానుందని రైల్వే అధికారులు చెబుతున్నారు.

వారంలో ఆరు రోజులు మాత్రమే ఈ ట్రైన్ పర్యాటకులకు అందుబాటులో ఉంటుంది. దీనికి సంబంధించిన రూట్, ఏ స్టేషన్లలో ఆగుతుంది? టికెట్ ఎంత అనే వివరాలను వచ్చే వారంలో ప్రకటించవచ్చని తెలుస్తోంది. తెలంగాణ నుంచి వేల మంది తిరుపతి స్వామివారిని దర్శించుకుంటారు. అన్ని రాష్ట్రాల ప్రజలు ఉండే హైదరాబాద్ నుంచి రోజు వేల మంది తిరుపతి దర్శనానికి వెళ్తుంటారు. తిరుపతి వెళ్లే ప్రయాణికులకు దేవుని దర్శనాని కంటే ముందు ప్రయాణమే పెద్ద అగ్ని పరీక్షలా ఉంటుంది. టికెట్ బుకింగ్ నుంచే వారి సహనానికి పరీక్ష మొదలవుతుంది. ముందస్తు ప్రణాళిక లేకుంటే మాత్రం తిరుపతికి టికెట్ దొరకడం చాలా సమస్య. అందుకే ఇప్పుడు వందేభారత్ రాకతో ఆ సమస్య తీరిపోనుందని నగరవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల డిమాండ్ ను దష్టిలో పెట్టుకొని సికింద్రాబాద్-తిరుపతిల మధ్య వందేభారత్ ఎక్స్ ప్రెస్ ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది.

తిరుపతికి కాజీపేట-విజయవాడ, నల్గొండ-గుంటూరు, మహబూబ్ నగర్-కర్నూల్, వికారాబాద్-తాండూర్-రాయచూర్.. ఇలా నాలుగు మార్గాల్లో రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను నల్గొండ-మిర్యాలగూడ-గుంటూర్ మార్గంలో నడిపించాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ఏయే స్టేషన్లలో ఈ వందేభారత్ రైలు ఆగుతుంది, ఛార్జీలు ఎంత, ఇక్కడి నుంచి తిరుపతి చేరడానికి ఎంత సమయం పడుతుంది వంటి వాటిపై స్పష్టత రావాల్సి ఉంది. తెలుగు రాష్ట్రాల మధ్య తొలి వందేభారత్ ఎక్స్ ప్రెస్ ను సికింద్రాబాద్ లో ప్రారంభించిన నేపథ్యంలో రెండోదాన్ని తిరుపతిలో ప్రారంభించనున్నట్లు సమాచారం.

విశాఖ- సికింద్రాబాద్ వందేభారత్ కు ధరలివే..!

టికెట్ కేటగిరీల్లో రెండు రకాలు చైర్ కార్, ఎగ్జిక్యూటివ్ ఛైర్కార్ అనేవి ఉన్నాయి. అయితే, విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్కు టికెట్ ధర ఎంత ఉందో.. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నానికి టికెట్ ధర అంతే లేదు. చైర్ కార్, ఎగ్జిక్యుటివ్ చైర్ కార్ టికెట్ ధరల్లో స్వల్ప వ్యత్యాసం కనిపిస్తోంది. వందే భారత్ ఎక్స్ప్రెస్లో ట్రైన్ నడుస్తున్న షెడ్యూల్ను బట్టి అందించే ఫుడ్లో మార్పులు ఉంటాయి. ఉదాహరణకు ఉదయం ఇచ్చే ఫుడ్ వేరు. రాత్రి ఇచ్చే ఆహారం వేరు. అందుకే టికెట్ ధరల్లో తేడా కనిపిస్తోంది.

వేడుకగా సూర్యపూజోత్సవాలు

ప్రజాశక్తి - నాగలాపురం

సోమకారుడనే రాక్షసుడు బ్రహ్మదేవుని వద్ద ఉన్న వేదాలను అపహరించి సముద్ర గర్భంలో దాచగా, మహావిష్ణువు సోమకారునితో సముద్ర గర్భంలో యుద్ధం చేయుటకు మత్స్యావతారంగా అవతరించాడని, కొన్ని సంవత్సరాల పోరాటం తరువాత సోమకారుని సంహరించి వేదాలను బ్రహ్మదేవునికి అప్పగించాడని స్థలపురాణం చెబుతోంది. 1967, సెప్టెంబర్ 24 నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ పరిధిలోకి వచ్చింది. మహావిష్ణువు మత్స్యవతార రూపంలో సముద్ర గర్భంలో సంవత్సరాల కొలదీ యుద్ధం చేసి వచ్చినందున స్వామి దివ్య శరీరానికి వెచ్చదనం కోసం సూర్యభగవానుడు తన కిరణాలను స్వామిమీద ప్రసరింపజేస్తాడని భక్తుల నమ్మకం. ఈ కారణంగానే సూర్యపూజోత్సవాలు జరుగుతున్నాయి. ప్రధాన రాజగోపురం నుంచి 630 అడుగుల రూపంలో గల మూలవిరాట్టుపై సూర్యకిరణాలు నేరుగా ప్రసరించబడతాయి. మొదటిరోజున స్వామి పాదముల మీద, రెండో రోజున నాభి మీద, మూడొవరోజున స్వామి శిరస్సు మీద సూర్యకిరణాలు ప్రసరింపబడి స్వామి దివ్యరూపమును తేజోవంతముగా చేయును. ఈ అపురూప దశ్యమును చూచుట కొరకు దేశములోని నలుమూలల నుండి ఎందరో భక్తులు తరలి వస్తుంటారు. మార్చి 24- 28 తేదీల్లో సూర్యపూజోత్సవం తిరువీధి ఉత్సవం మిక్కిలి వైభవంగా నిర్వహిస్తారు. ప్రతిరోజూ

సాయంత్రం వేళ తెప్పోత్సవం వేడుకగా జరుగుతుంది. ప్రతి ఏటా చైత్రినెల పౌర్ణమి నుంచి పది రోజుల పాటు బ్రహ్మోత్సవాలు స్వామివారికి వైభవంగా నిర్వహిస్తారు.

అత్యంత శిల్పకళానైపుణ్యం కలిగి, పంచప్రాకారాలు, సప్తద్వారాలతో సుందర దేవాలయంగా పునర్నిర్మించడానికి భూదానాలు చేసి, హరికంతాపురం అను పేరును తన తల్లిపేరున నాగమాంబాపురంగా నామకరణం చేసినట్లు చరిత్ర చెబుతోంది. ఆనాటి నాగమాంబాపురమే బ్రిటీష్ పాలన నుంచి వాడుకలో నాగలాపురంగా పిలవబడుతోంది. వేదనారాయణస్వామి ఆలయ ఉత్తర గోపుర ద్వార కుడ్యము పై వేయించబడిన శాసనము ద్వారా విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీ కష్ణదేవరాయలు పొత్తనురులూ విజయ స్తూపాని స్థాపించి కుంభకోణంలో జరిగే మహాముఖ ఉత్సవానికి వెళుతూ మార్గమద్యములో హారికంతాపురములూ పల్లవులచే నిర్మించారని ప్రతీతి.

ప్రతి మండలంలో చిరుధాన్యాల స్టాల్ : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ప్రపంచవ్యాప్తంగా మానవ జీవన ప్రమాణాల స్థాయిని పెంచాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన చిరుధాన్యాల పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని, ప్రతి మండలంలో చిరుధాన్యాల స్టాల్ ఏర్పాటు చేసి ప్రోత్సహించాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. చిరుధాన్యాల పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం ఉంటుందని ఎంఎల్‌ఎ కోనేటి ఆదిమూలం అన్నారు. కలెక్టరేట్ ఆవరణలో చిరుధాన్యాల పోషకాహార వంటకాల ప్రదర్శనను కలెక్టర్, సత్యవేడు ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఇన్‌ఛార్జి రామ్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రారంభించి, వాటి ప్రాధాన్యతను వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ఈ ఆర్థిక సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో చిరుధాన్యాల వంటకాల ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. మనం వాడుతున్న బియ్యం, గోధుమలు ఎక్కువ కార్బొహైడ్రేట్‌లు కలిగి వెంటనే శరీర భాగాల్లో కలిసి ఆకలి వేయడం, ఒబిసిటి, ఊబకాయం వంటివి కలుగుతాయన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చిరుధాన్యాల వల్ల త్వరగా ఆకలి వేయదని, ఇందులో ఫైబర్‌తో పాటు మంచి పోషకాలు ఉంటాయన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అంగన్‌వాడీలు, మహిళాసంఘాలు తయారు చేసిన వంటకాల ప్రదర్శనను ఎంఎల్ఎ, రాంకుమార్‌తో కలిసి పరిశీలించి రుచి చూశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ జ్యోతి, అడిషనల్ పీడీ ప్రభావతి పాల్గొన్నారు.

ఆధార్ అప్డేట్ తప్పనిసరి : కలెక్టర్

27-29 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఆధార్ పొంది పదేళ్లు పూర్తయిన వారు ఏదేని రుజువు పత్రాలతో ఆధార్ అప్డేట్ తప్పనిసరిగా చేసుకోవాలని, వాలంటీర్లు ఇంటింటికి తిరిగి దీనిపై అవగాహన కల్పించాలని, నవజాత శిశువుల జనన ధృవీకరణ పత్రంను ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. గ్రామ/ వార్డు సచివాలయాల్లో ఆధార్ సేవల నిర్ణీత రుసుమును పట్టిక ప్రదర్శించాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటి సమావేశం కలెక్టర్‌ఆధ్వర్యంలో జరిగింది. ఆధార్ అనుసంధానం కాకుండా మిగిలిన వారందరూ ఆధార్ నమోదు చేసుకోవాలన్నారు. 50, 100 రూపాయలు నిర్ణీత రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈనెల 27-29 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, యుఐడిఎఐ ప్రతినిధి అసిస్టెంట్ మేనేజర్ సుశీల్ పాల్గొన్నారు.

28న ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ అదాలత్

తిరుపతి టౌన్ : ఈనెల 28న ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెన్షన్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ విజయవాడ వారు కలెక్టరేట్‌లో ఉదయం 11 గంటల నుంచి నిర్వహించనున్నట్లు కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పింఛన్లు, జనరల్ ప్రావిడెంట్ ఫండ్, గ్రాడ్యుటీ, ఫ్యామిలీ వెల్ఫేర్ రిటర్న్లు, మిస్సింగ్ డెబిట్స్ వంటివి పరిష్కరించబడతాయన్నారు. వివరాలకు 0877-2225591 సంప్రదించగలరని తెలిపారు.

పేద విద్యార్థులకు బాసటగా లయన్స్ క్లబ్

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

స్థానిక టి పి ఏరియాలో గల టంగుటూరి ప్రకాశం పంతులు మునిసిపల్ ఉన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి సెవెన్ హిల్స్ ఆధ్వర్యంలో సుమారు 40వేలరూపాయిలు విలువ గల వంటసామాగ్రి వితరణ చేసారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్, కార్యదర్శి జగన్నాధం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ ఆనందకుమార్, సభ్యులు బాసికర్ల రఘు, రామారావు, లక్ష్మి పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, ఏప్రిల్ 5న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో 10 లక్షల మంది కార్మికులు, రైతులతో కలిసి భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి తెలిపారు. సిఐటియు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, కౌలురైతుసంఘాల ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను శనివారం సాయంత్రం ఆవిష్కరించారు. కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, కనీ పెన్షన్ పదివేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు రంగయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, నగర కార్యదర్శి వేణుగోపాల్, అధ్యక్షులు మునిరాజా, కెవిపిఎస్ కార్యదర్శి ఎన్.డి.శ్రీనివాసులు, వివిఎస్‌మణ్యం పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి-గూడూరు: గత నాలుగురోజుల క్రితం గూడూరులోని రైల్వేస్టేషన్‌కు దక్షిణం వైపున జరిగిన హత్యకేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. రేణిగుంటకు చెందిన జోగేంద్ర అలియాస్ జోగి అలియాస్ బొగ్గు ఇంజన్ ఈనెల 21న గూడూరు రైల్వేస్టేషన్ వద్ద రేణిగుంటకు చెందిన యాచకుడు కామేష్‌తో గొడవపడి బండ రాయితో కొట్టి హత్య చేశాడు. ఒకటో పట్టణ ఎస్సై పవన్, సిబ్బంది జిలాని, సీహెచ్ వెంకటేశ్వర్లు, మస్తానయ్య, నాగరాజులు నిందితుడిని పట్టుకొని రిమాండుకు పంపారు. వీరిని డీఎస్పీ అభినందించారు.

25 మంది టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని పెద్దకాల్వ పంచాయతీ పరిధిలోని వైసీపీకి చెందిన 25 మంది దళిత యువకులు టిడిపిలో చేరినట్లు నియోజకవర్గ టిడిపి కో ఆర్డినేటర్ భీమనేని చిట్టిబాబునాయుడు పేర్కొన్నారు. టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధికార ప్రతినిధి కేతినేని లోకేష్ నాయుడు, మిట్ట దళితవాడకు చెందిన హరీష్ ఆధ్వర్యంలో శనివారం చిట్టిబాబు నాయుడు సమక్షంలో 25 మంది కి టిడిపి కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు.

అమృత్ సరోవర్‌తో ప్రయోజనం

ప్రజాశక్తి-పాలసముద్రం: మండలంలో ఉపాధి హామీ పథకంలో చేస్తున్న అమృత్ సరోవర్‌లో భాగంగా చెరువులో పూడికతీత చేపట్టడంతో భవిష్యత్తు తరాలకు నీటి సంరక్షణతో పాటు, భూగర్భ జలాలు పెంపొందుతాయని ఎంపిడిఓ శ్రీనివాసన్ తెలిపారు. శనివారం గంగమాంబపురం పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అమృత్ సరోవర్‌లో కూలీలు చేస్తున్న పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుని పథకంలో చేస్తున్న పనులు నాణ్యతగా చేయాలని హెచ్చరించారు. మాస్టర్‌లో కొట్టివేతలు లేకుండా హాజరు వేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచనలు ఇచ్చారు. ఏపీఓ బాల, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: కరుడుగట్టిన 7 గురు అంతర్‌రాష్ట్ర దొంగలను వి.కోట పోలీసులు అదుపులోకి తీసుకొని వీరి వద్ద నుండి రూ.2 కోట్ల విలువ గల 1.6 కిలోల గోల్డ్, 6.5 కిలోల వెండి, 3 కార్లు, 6 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. డబ్బులను సులభమైన మార్గంలో సంపాదించాలనే దురుద్దేశంతో దొంగతనాలకు పాల్పడుతూ దొంగలించిన సొమ్ముతో సుమారు 60 లక్షల విలువైన భూమి కొనుగోలు చేశారు.

వరుస దొంగతనాలతో హడలెత్తించిన దొంగలు

చిత్తూరు జిల్లాతో పాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో దొంగల ముఠా బంగారు, వెండి ఆభరణాలతో పాటు వాహనాల చోరీలకు పాల్పడుతూ హడలెత్తించారు. వరస దొంగతనాలకు చెక్‌పెట్టేలా వి.కోట పోలీసులు దొంగల ముఠా కదలికలపై కన్నేసి ఎట్టకేలకు ఊచలు లెక్కించేలా చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పలమనేరు డిఎస్‌పి సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో ఎస్ఆర్‌పురం, పలమనేరు, వికోటలో చోటు చేసుకున్న దొంగతనాలను ఛేదించే క్రమంలో వి.కోట సివిల్ ప్రసాద్‌బాబుకు వచ్చిన సమాచారం మేరకు వి.కోట లోని జవునుపల్లి బస్ స్టాప్ వద్ద వాహన తనిఖీ సమయంలో పోలీసులను చూసి రెండు ద్విచక్ర వాహనాలైన వాహనాలలో పారిపోతున్న వ్యక్తులు తిరుపతి, సుధాకర్, అరవింద్ మరియు కలై సెల్వ లను వి.కోట పోలీసులు పట్టుకొని వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మరియు కర్నాటక రాష్ట్రాలలో తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా ఎంచుకొని తాళాలు పగలుకొట్టి ఇళ్ళల్లోకి ప్రవేశించి నగలు, డబ్బులు, కార్లు మరియు ద్విచక్రవాహనాలను దొంగతనం చేస్తున్నట్లు తెలిపారు.

పట్టుబడ్డ దొంగల ముఠా

తిరుపతికి చెందిన ఏ సంతోష్(35), సుధాకర్ ఏ సుధా (33), కె.చిన్న స్వామి(57), ఎస్.అరవింద్(24), ఎం.శివ(45), ఎస్.చంద్ర ప్రకాష్(23), ఎస్.కలై సెల్వన్(37) లుగా గుర్తించారు. చిత్తూరు జిల్లా ఎస్పీ పై కేసులను చాకచక్యంగా ఛేదించిన వి.కోట పోలీసులు మరియు పలమనేరు సబ్-డివిజనల్ అధికారులను మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ఇచ్చారు.

నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్ : నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం శనివారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో జరిగింది. నగర కమిషనర్ డా. జె అరుణ, స్టాండింగ్ కమిటీ సభ్యులు డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, ఆర్.జి.శ్రీకాంత్, బి.పూర్ణచంద్రరావు, సి.శోభ, ఎ.జి.సహదేవన్ లు పాల్గొన్నారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. నగరపాలక సంస్థ 2023-24 బడ్జెట్ ప్రతిపాదనలను కౌన్సిల్ ముందు ఉంచడానికి స్టాండింగ్ కమిటీ ఆమోదముద్ర వేసింది. 2023-24 సంవత్సరానికి సంబంధించి కూరగాయల మార్కెట్, స్లాటర్ హౌస్, ఎన్టీఆర్ బస్టాండు, కాసు బ్రహ్మానంద రెడ్డి బస్టాండ్ వేలంపాట నిర్వహణకు, నీటి సరఫరా చార్జీలకు సంబంధించి నియమావళిని ఆమోదించారు. నగరపాలక సంస్థ పరిధిలో నీటి సరఫరా మోటార్ల లిఫ్టింగ్ కోసం బోర్ మోటార్ లిఫ్టింగ్ యంత్రం కొనుగోలుకు టెండర్ దాఖలు చేసి ఎల్ వన్ గా నిలిచిన బిడ్డరుకు ఎల్ఓసి జారీ చేయుటకు ఆమోదముద్ర వేశారు. 40వ డివిజన్ పరిధిలో మార్కెట్ యార్డ్ పక్కన డ్రైనేజీ కాలువ నిర్మాణముకు 2022-23 సాధారణ నిధులను వినియోగించడానికి కమిటీ ఆమోదించింది. ఎంఈ ధనలక్ష్మీ, ఎంహెచ్‌ఓ డా. లోకేష్, ఏసీపీ రామకృష్ణుడు, అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వి.కోట: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు...యాలకల్లుబండపల్లికి చెందిన హరి (35) వి.కోట నుండి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై శుక్రవారం రాత్రి వెళుతుండగా ప్రమాదవశాత్తు గ్రామ సమీపంలోని మలుపు వద్ద అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ సంఘటనలో హరి తీవ్రంగా గాయపడి ముళ్ళపొదల్లో పడ్డాడు. శనివారం వేకువజామున అటుగా వెళ్లిన రైతులు ఈ సంఘటనను గమనించి 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది అక్కడికి వచ్చి చూసి హరి మృతి చెందినట్లు వారు ధ్రువీకరించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు కలరు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మూర్ఛవ్యాధితో...

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని దామరకుప్పం సమీపంలో గల బ్రహ్మంగారి ఇండ్లకు చెందిన లేట్ చిన్నబ్బ కుమారుడు ఆర్ మురగయ్య (65) మండల కేంద్రంలో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బంధువులు సంఘటన స్థలానికి చేరుకుని మూర్ఛ వ్యాధితో చనిపోయినట్లు తెలిపారు. పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి టు కుప్పం జాతీయ రహదారిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు.. వి.కోట వైపు వెళ్తున్న బస్సు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రయాణికులు దిగుతుండగా బస్సు ఆగింది. కొత్త ఇండ్లు గ్రామానికి చెందిన సోమశేఖర్ బైరెడ్డిపల్లి నుండి వి.కోట వైపు వెళ్తుండగా ఆగి ఉన్న ఆర్టీసీ బస్సు వెనక భాగంలో ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో సోమశేఖర్ తలకు గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహన సహాయంతో మెరుగైన చికిత్స కోసం కుప్పం పిఇఎస్ హాస్పిటల్ తరలించినట్లు సమాచారం.

విద్యార్థులు చదువుపై శ్రద్ధ ఉంచాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: విద్యార్థులు చదువుపై శ్రద్ధ ఉంచి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వై.శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం ప్రిన్సిపల్ ఆనందరెడ్డి ఆయన కలిసి స్థానిక పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులకు, విద్యార్థులకు డ్రగ్స్ నివారణ, ఉపయోగించడం వల్ల కలిగే అనర్థాలు, నష్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత చదువుపై శ్రద్ధ పెట్టాలని, డ్రగ్స్ కు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. యువతకి జీవితంలో ముఖ్యమైనది టీనేజ్ అన్నారు. టీనేజ్‌లో వారు చేసే పనుల్లో భవిష్యత్ ఉంటుందని తెలిపారు. అంతకు ముందు డ్రగ్స్ ను మేము వాడము, డ్రగ్స్ ను ఎవ్వరిని వాడనీయము, డ్రగ్స్ లేని జిల్లాకు మా వంతు సహాయం చేస్తామని ప్రిన్సిపల్ ఆనంద రెడ్డి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో తిరుపతి ఎస్‌విఆర్ఆర్ ఆసుపత్రి, రాస్, పాస్ స్వచ్ఛంద సంస్థలు నుండి వచ్చిన ముకుందమ నాయుడు, కవిత, విభిన్న ప్రతిభావంతుల శాఖయవు సీనియర్ సహాయకులు వినోద్ కుమార్, రామచంద్ర, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, యన్‌జిఒ లు తదితరులు పాల్గొన్నారు.

టోల్‌గేట్ నిధులు ఆలయానికి మళ్లింపు

ప్రజాశక్తి-ఐరాల: పంచాయతీ ద్వారా వచ్చే టోల్‌గేట్ నిధుల్లో 80 శాతం ఆలయానికి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు కాణిపాకం పాలకమండలి తీర్మానం చేసి ఉన్నతాధికారులకు పంపారు. శనివారం కాణి పాకం దేవస్థానం పాలకమండలి సర్వసభ్య సమావేశం ఛైర్మన్ నగరం మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈవో వెంకటేష్, ఛైర్మన్ మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ కాణిపాకం ఆలయ పరిసర ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు పూర్తిగా ఆలయానికి సంబంధించినవి అయినందువలన వాటి పారిశుద్ధ్య బాధ్యత ఆలయాధికారులే చేస్తున్నట్లు వెల్లడించారు. ఆలయానికి సంబంధించి అగరం పల్లె నుండి వంద అడుగుల రహదారి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి ఆలయ నిధులు వెచ్చించినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సిబ్బంది కొరత లేకుండా అన్ని విభాగాల్లో పోస్టుల భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, ఆలయ అధికారులు, ఎక్స్ అఫీషియల్ సభ్యులు సోమశేఖర్, గురుకుల్ పాల్గొన్నారు.

ఐకమత్యంగా ఉందాం

ప్రజాశక్తి-గుడిపల్లి: కుప్పం నియోజకవర్గంలోని వన్యకుల క్షత్రియ సమావేశం కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వన్యకుల క్షత్రియ సాధికార కన్వీనర్ జీవం రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని మన కులస్తులు అందరూ ఐకమత్యంతో ఉండాలని తద్వారా మన కులానికి కావలసిన పనులను చేసుకోవడానికి వీలవుతుందని, అదేవిధంగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పటిష్టమైన కమిటీలను త్వరలో ఏర్పాటు చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ నాయకులు కానిపాకం వెంకటేష్, సి.గోవిందప్ప, బి.శ్రీనివాసులు, ప్రకాష్, శంకరప్ప, మురళి, మని తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE,CHITTOOR
O.S.No. 740 of 2021

Between:
M.Ragini ..Plaintiff
And
1)M.Dayananda Chetty
2) M.Dananjaya ....Defendants

SUIT SUMMONS TO DEFENDANTS 1 & 2

To
D1) M.Dayananda Chetty
S/o Subbaraya Chetty
D2) M.Dananjaya
S/o M.Dayananda Chetty
both are residing at
Patnam Village and Post,
Thavanampalli Mandal, Chittoor District
Sir
Please take notice that the above matter stands posted to **13.04.2023 at about 10.30 A.M** for your apperance and filing objections. Inspite of this notice if your fail to appear and file your objections, the matter will be decided basing on the records available on records.

Smt. A.S.SARASWATHY
Advocate for Plaintiff
Place : Chittoor, Date : 25.03.2023

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE,CHITTOOR
O.S.No. 366 of 2021

Between:
C.Amuda & others ..Plaintiff
And
C.Karthik Kumar & others ....Defendants

SUIT SUMMONS TO DEFENDANTS No.2

To
Vijayalakshmi, D/o Late B.Chokkan
aged about 30 years
residing at 189 Kothapalli Village,
Gudipala Mandal,Chittoor District,AP
Sir
Please take notice that the above matter stands posted to 10.04.2023 at about 10.30 A.M for your apperance and filing objections. Inspite of this notice if your fail to appear and file your objections, the matter will be decided basing on the records available on records.

Smt. A.S.SARASWATHY
Advocate for Plaintiff
Place : Chittoor, Date : 25.03.2023

ప్రజాదరణ పొందిన నాయకుడు రాహుల్ గాంధీ

ప్రజాశక్తి-కుప్పం: దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన, స్వచ్ఛమైన మచ్చ లేని నాయకుడు రాహుల్ గాంధీ అని చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి ఆర్ సురేష్ బాబు అన్నారు. శనివారం కుప్పం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నందుకు స్థానిక బస్టాండ్ కూడలిలో ఎన్‌డిఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హెచ్చరిక నోటీసు

ఇందుమూలముగా యావత్ మందికి తెలియజేయుటం ఏమనగా మా కక్షిదారులైన చంద్ర జయరాములు నాయుడు, S/o చంద్ర సుబ్బా నాయుడు, తమిళనాడు రాష్ట్రము, తిరువళ్లూరు జిల్లా, పళ్ళిపట్టు తాలూకా కీల్ ఈతలకుప్పం గ్రామం, నెదిగల్లు పోస్ట్‌లో నివాసం వుండు వారు ఈ క్రింద తెలిపిన షెడ్యూల్ భూములను పి. సుబ్రమణ్యం నాయుడు మరియు అతని భార్య అయిన పి. వనజ వద్ద నుంచి కొనుటకు విక్రయ అగ్రిమెంట్ 19.10.2022 చేసుకొని వున్నాడు. మా కక్షిధారు క్రింద కనపరచిన షెడ్యూల్ భూములను రిజిస్టర్ సేల్ డీడ్ ద్వారా కొనుటకు సమ్మతించి నాడు. ఈ షెడ్యూల్ ఆస్తుల పైన పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్‌లో O.S. No. 50 / 2018 మరియు O.S. No. 235/2017 వాజ్యం జరుగుచున్నది వీరు కాకుండా ఇంకెవరికైనా అభ్యంతరం వున్నయెడల మీ ఆక్షేపణలు తెలియచేయవలసినది ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

-A- SCHEDULE
Chittoor District - Sri Balaji Registration District - Nagari Sub District - Nagari Mandal-No.32-O.G Kuppam Village Accounts - Dry;

S.No.	By No.	Extents	S.No.	By No.	Extents
1.	114/1	Ac 0.80 cents	6.	114/8	Ac.0.42cents
2.	114/2	Ac 0.29 cents	7.	114/9	Ac.0.40cents
3.	114/4	Ac.0.41cents	8.	114/10	Ac.0.40cents
4.	114/5	Ac.0.34cents	9.	114/11	Ac.0.42cents
5.	114/7	Ac.0.21cents	10.	114/12	Ac.0.46cents
		TOTAL EXTENTS			**Ac.4.35cents**

-B- SCHEDULE
Chittoor District - Sri Balaji Registration District - Nagari Sub District - Nagari Mandal-No.32-O.G Kuppam Village Accounts - Dry;

S.No.	By No.	Extents	S.No.	By No.	Extents
1.	107/1A	Ac 0.22cents	10	107/11	Ac.0.31cents
2.	107/4A	Ac 1.38cents	11.	107/12	Ac.0.22cents
3.	107/3	Ac.1.39cents	12.	107/13	Ac.0.30cents
4.	107/6A	Ac.0.83cents	13.	107/14A	Ac.0.05cents
5.	107/6B	Ac.0.29cents	14.	107/15	Ac.0.20cents
6.	107/8A	Ac.0.16cents	15.	107/16	Ac.0.15cents
7.	107/9	Ac.0.15cents	16.	107/17	Ac.0.17cents
8.	107/7	Ac.0.18cents	17.	107/18	Ac.0.19cents
9.	107/10	Ac.0.72cents	18.	107/19	Ac.2.73cents
		TOTAL EXTENTS			**Ac.9.64 cents**

-C- SCHEDULE
Chittoor Dist - Sri Balaji Registration district - Nagari Sub District - No.32-O.G Kuppam Village Accounts - dry By No. 107 /52B an extent of Ac. 1.00 cents.

ఇట్లు
U. SAI PRAZWAL., B.Com., LLM.,
ADVOCATE
11/106, NGO's Colony
PUTTUR, Ph.No:9603850020

జనసేనది అస్పష్టమైన రాజకీయం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): జనసేన పార్టీది అస్పష్టమైన రాజకీయమని, రాష్ట్రంలో కులతత్వాన్ని రెచ్చగొట్టే రాజకీయ ప్రయత్నాలు చేస్తున్నారని వైసిపి తిరుపతి యువజన విభాగం అధ్యక్షులు ఆరే అజయ్ కుమార్ ఆరోపించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీకి 30 శాతం ఓటు బ్యాంకు ఉంటే ఇక టిడిపితో పొత్తు దేనికని ప్రశ్నించారు. సీఎం కావాలని పవన్ యోచిస్తున్నారని, అయితే టిడిపితో పొత్తుతో బరిలో దిగితే అసలు సీఎంగా పవన్ కళ్యాణ్ ఉంటాడా.. చంద్రబాబునాయుడు సీఎంగా ఉంటారా అన్న విషయం అందరికీ తెలుసన్నారు. తమ నిర్లక్ష్యం కారణంగానే శాసనమండలి ఎన్నికల్లో ఓటమి పాలయ్యామన్నారు. తిరుపతిలో ఎంతో ముందస్తు ప్రణాళికతో అభివద్ధి కార్యక్రమాలు చేస్తుంటే సినిమా టిక్కెట్లు బ్లాక్‌లో అమ్మే ప్రస్థానం కలిగిన వ్యక్తి సైతం రాజకీయాలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నేర చరిత్ర కలిగిన కిరణ్ రాయల్ అసలు పేరు కిరణ్ కుమార్ అని, నిజమైన బలిజలు ఈ విషయాలను గుర్తించి మసులుకోవాలని కోరారు. పసుపులేటి సురేష్ మాట్లాడుతూ కిరణ్ రాయల్ చేస్తున్న వ్యవహారాలపై ఇదివరకే పవన్ కళ్యాణ్ కు వివరించానని, అయితే ఆయన అంతా విని కిరణ్ రాయల్ కు పదవులు కట్టబెట్టారన్నారు. కిరణ్ రాయల్ పాపకు సొమ్ములు పవన్ కళ్యాణ్ కు వాటా ఉందని ఆరోపించారు. తిరుపతి నగరాభివద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న భూమన కుటుంబంపై నిందారోపణలు చేస్తే కిరణ్ వ్యవహారాలన్నీ ఆధారాలతో సహా రోజుకొకటి బయటపెడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాలిశెట్టి కిషోర్, వంశీ, రాజశేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సూత్రధారులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుమల, తిరుపతిలో రోజురోజుకు గంజాయి సంస్కతితో యువత పెడదారి పడుతోందని, గంజాయి అక్రమ రవాణాకు ప్రేరేపిస్తున్న సూత్రధారులను వెంటనే అరెస్టు చేయాలని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓ కార్మికుడు తిరుమలకు గంజాయిని టీటీడీ నిఘా వ్యవస్థను దాటుకొని తీసుకెళ్లడం తీవ్ర విమర్శలకు తావిచ్చిందన్నారు. టీటీడీ నిఘా వ్యవస్థ ఎంత మాత్రం ఉందో తిరుమలలో గంజాయి పట్టుబడిన సంఘటనతో తేటతెల్లమైందన్నారు. వెనుక పెద్ద హస్తమే ఉందని అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. తిరుపతి, తిరుమలకు సరఫరా అవుతున్న గంజాయి ఎవరి హస్తంతో అక్రమ రవాణా జరుగుతుందో పోలీసు ఉన్నతాధికారులు స్పందించి అరెస్టు చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు వేణుగోపాల్ నాయుడు, సింగంశెట్టి సుబ్బరామయ్య, దంపూరు భాస్కర్ యాదవ్, మునిరామయ్య, చేజర్ల మనోహర్ ఆచారి, శంభోల హరినాథ్ పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన ఏఎంసీ ఛైర్మన్ సంధ్య

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడుకండ్రిగ మండలం చెందిన సంధ్య రాజశేఖర్ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా నియామకం కావడంతో శనివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఎంపీ గురుమూర్తి, జిల్లా ఇన్‌ఛార్జి నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు.

జగనన్న స్వచ్ఛ సంకల్పం అందరి లక్ష్యం

ప్రజాశక్తి-సత్యవేడు: జగనన్న స్వచ్ఛ సంకల్పం అందరి లక్ష్యం కావాలని.. బందావనాల వైపు పంచాయతీ కార్యదర్శులు తొంగిచూడటం లేదని తిరుపతి జిల్లా పంచాయతీ అధికారి రాజశేఖర్ రెడ్డి అన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం శిక్షణలో భాగంగా శనివారం సత్యవేడు బందావనం కేంద్రంలో సర్పంచ్ మంజుల రమేష్ అధ్యక్షతన, పంచాయతీ సెక్రటరీ మునిరవికుమార్ పర్యవేక్షణలో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ జిల్లాలో 774 పంచాయతీలలో బందావనాలు నడుస్తుంటే ఇందులో కేవలం ఐదు మాత్రమే నిర్వహణ సక్రమంగా ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బందావనాల నిర్వహణలో మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం లక్ష్యం నెరవేరాలంటే మొదట పంచాయతీ కార్యదర్శుల్లో మార్పు రావాలన్నారు. ఇకపై వారానికి రెండు రోజులు బందావనాల వైపు వెళ్లి వాటి నిర్వహణపై ఫోటోలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పంచాయతీల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పన్నులు వసూళ్లు ముఖ్యమన్నారు. పొడి, తడి చెత్త సేకరించి బందావనాలకు తరలించి సేంద్రియ ఎరువులను తయారు చేయాలని సూచించారు. వైసీపీ మండల కన్వీనర్ సుశీల్ కుమార్‌రెడ్డి, జిల్లా రిసోర్స్ పర్సన్ రవికుమార్, పిచ్చాటూరు పంచాయతీరాజ్ విస్తరణాధికారి శ్రీదేవి, సత్యవేడు మండల పంచాయతీ సెక్రటరీలు మాధవి, సునీల్, శాంతి హరీష్, రజిత, సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు' సి ఫర్ క్యాస్ట్ ' పుస్తకంపై సమీక్ష

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సమాజంలోని పరిస్థితులు, కుల రాజకీయాలతో దిగజారుతున్న విలువలు, సాంఘికోద్యమకారులకు ఎంతగానో ఉపయోగపడే ' సి ఫర్ క్యాస్ట్ ' పుస్తకంపై ఆదివారం ఎస్వీయూ సెట్ హాల్ లో బ్లూ వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహిస్తున్నట్లు బ్లూ వింగ్స్ ఫౌండేషన్ చీఫ్ అడ్వైజర్ శివరామకష్ణరావు తెలిపారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివరామకష్ణ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను.. ఆచరణలను గ్రామస్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు అవగాహన కల్పించడం కోసం బ్లూ వింగ్స్ ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పొలిటికల్ లీడర్షిప్ వ్యవస్థాపకులు, సీనియర్ జర్నలిస్టు సతీష్ చందర్ రాసిన ' సి ఫర్ క్యాస్ట్ ' పుస్తకంలో సమాజంలో కుల వివక్షత, సివిల్ సర్వీసెస్, పరిశోధకులకు, శాస్త్ర విద్యార్థులకు అధ్యాపకులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమానికి ప్రజాకవి జయరాజు, పీఎస్ఎన్ మూర్తి హాజరవుతారని బ్లూవింగ్స్ ఫౌండేషన్ తిరుపతి జిల్లా కోఆర్డినేటర్ గిరి తెలిపారు. కార్యక్రమానికి మేధావులు, ప్రజలు, విద్యార్థులు, అధ్యాపకులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రశాంత్, విజయ్, రవికుమార్, చిరు, ఉమామహేశ్వర్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-దొరవారిసత్రం: మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా యువజన అధ్యక్షులు అత్తిరాల కిరణ్‌కుమార్‌గౌడ్, ఆం.ప్ర బీ.సీ విద్యార్థి సంక్షేమ సంఘం రాయలసీమ అధ్యక్షులు గంగోరు వాసుకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించారు. దొరవారిసత్రం ఎస్సై తిరుమలరావు, ప్రిన్సిపల్ తిరుపతయ్య, ఉప ప్రిన్సిపల్ పరమేశ్వరరావు, బీసీ నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వరదయ్యపాలెం: బెటర్ ఎడ్యుకేషన్ ఫర్ పూర్ చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం సంతవేలురూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందించారు. సంస్థ అధ్యక్షులు రియాజ్, సంస్థ సభ్యులు అబ్దుల్, ప్రధానోపాధ్యాయులు మునిసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ సదస్సు

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం జాతీయస్థాయి మేనేజ్మెంట్ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు దేశం నలుమూలల నుంచి సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజ్మెంట్ సెక్రటరీ వినయ్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవడంతో భవిష్యత్తులో ఉద్యోగం సంపాదించడం సులభం అవుతుందన్నారు. కార్యక్రమంలో కే.ఎస్ ఆనంద్, డీన్ డాక్టర్ గంగినేని ధనుంజయ, ఏవో కొండారెడ్డి, ఓ.యం వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఆర్ఎస్‌లో ఫుట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి -రేణిగుంట: సీఆర్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పలు క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ ఉదయ్ కిరణ్, సెక్రటరీ గుణశేఖర్, అసిస్టెంట్ సెక్రటరీ రాబర్ట్, మజ్దూర్ యూనియన్ నాయకులు సురేందర్ రెడ్డి, బాబు, మునిరాధయ్య, ఎంప్లాయిస్ సంఘ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కిసాన్ డ్రోన్ ప్రదర్శన

ప్రజాశక్తి-కోట: మండలంలోని విద్యానగర్‌లోని ఎన్.బి.కె.ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో మెక్నోడియా 2023 వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్రంలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలలతోపాటు చెన్నై ఇంజినీరింగ్ కళాశాలల నుంచి 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, నగదు బహుమతులను డైరెక్టర్ వి. విజయకుమార్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. కిసాన్ డ్రోన్ ప్రదర్శన, కేసీజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చెన్నై వారిచే ప్రదర్శించ బడిన రిమోట్ కంట్రోల్డ్ ఎయిర్ క్రాఫ్ట్ విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ సిహెచ్.విక్రమ్ కుమార్ , కన్వీనర్లు డాక్టర్ వై.అశోక్ కుమార్ రెడ్డి, డాక్టర్ అమర్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు పట్టణం జానకీరాంపేటలో వెలసిన శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ దేవస్థానం 12వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. శుక్రవారం రాత్రి దేవస్థానం ఆవరణలో శ్రీశివ లలిత భరత నాట్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో భరతనాట్య ప్రదర్శన, శ్రీ వేంకటేశ్వర నాట్య మండలి వారిచే నాటక ప్రదర్శనలు జరిగాయి. ఆలయ ధర్మకర్తలు పొలకల లక్ష్మీనారాయణ, ప్రేమకుమారీల ఆధ్వర్యంలో శ్రీ పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చంద్రబాబునాయుడిని కలిసిన గాలి భానుప్రకాష్



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును శనివారం నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. నగరిలో జరిగిన యువగళం పాదయాత్ర విజయవంతం కావడంపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. రాబోవు ఎన్నికల్లో కార్యకర్తలతో సమావేశమై పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మహతి ఫౌండేషన్ ఛైర్మన్ నాగరాజు సహకారంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం కుప్పం పిఇఎస్ ఆసుపత్రిలోని వైద్య నిపుణులతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మహతి ఫౌండేషన్ సహాయక మేనేజర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదవకాశాన్ని మండల ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం1లో ఆధార్ సెంటర్ గురు, శుక్ర, శని వారాల్లో అందుబాటులో ఉంటుందని, మండ్ర కేంద్రంలోని నూతన ఆధార్ కార్డు నమోదు, ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ అప్డేట్, ఇతర అభ్యర్థనలకు బజారు వీధిలోని పంచాయతీ ఆఫీసులో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆధార్ కేంద్రంలో సంప్రదించాలన్నారు. మండల కేంద్రంలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని సర్పంచ్ కె వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సదాశివయ్య, డిజిటల్ అసిస్టెంట్ జ్యోష్ణలు ఒక ప్రకటనలో తెలిపారు.

సూర్యపూజోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేద నారాయణ స్వామి
సూర్యపూజోత్సవమునకు
విచ్చేయుచున్న భక్తులకు, మా కస్టమర్లకు,
గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
మురుగన్ టెక్స్‌టైల్స్
శారీస్ & రెడీమేడ్స్
11/106, బజారు వీధి, నాగలాపురం
తిరుపతి జిల్లా
Prop: S.Dorai
ఫోన్:08576-270640, సెల్: 8099728099

సూర్యపూజోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేద నారాయణ స్వామి
సూర్యపూజోత్సవమునకు
విచ్చేయుచున్న భక్తులకు, మా కస్టమర్లకు,
గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీ మురుగన్ టెక్స్‌టైల్స్
శారీస్ & రెడీమేడ్స్
11/106, బజారు వీధి, నాగలాపురం,
తిరుపతి జిల్లా
Prop: S.Seenu
సెల్: 9014161877

సూర్యపూజోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేద నారాయణ స్వామి
సూర్యపూజోత్సవమునకు
విచ్చేయుచున్న భక్తులకు, మా కస్టమర్లకు,
గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
రమేష్ జనరల్ స్టోర్స్
3 / 79-1, బజారు వీధి, నాగలాపురం
తిరుపతి జిల్లా
Prop: S.Ramesh
సెల్: 9014249353.

సూర్యపూజోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేద నారాయణ స్వామి
సూర్యపూజోత్సవమునకు
విచ్చేయుచున్న భక్తులకు, మా కస్టమర్లకు,
గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
పి. సుగుణరాముడు
ఫర్టిలైజర్స్, సిమెంటు డీలరు
బజారు వీధి, నాగలాపురం
తిరుపతి జిల్లా
పి. సూరజ్
పి. శైలేష్
సెల్: 9885340471


సూర్యపూజోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేద నారాయణ స్వామి
సూర్యపూజోత్సవమునకు
విచ్చేయుచున్న భక్తులకు, మా కస్టమర్లకు,
గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
SARAVANA RICE SHOP
బజారు వీధి, నాగలాపురం,
తిరుపతి జిల్లా
Prop: P. SARAVANA
సెల్: 9000720126

సూర్యపూజోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేద నారాయణ స్వామి
సూర్యపూజోత్సవమునకు
విచ్చేయుచున్న భక్తులకు, మా కస్టమర్లకు,
గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీ కన్యకాపరమేశ్వరి ఫర్టిలైజర్స్
4/115, బజారు వీధి, నాగలాపురం,
తిరుపతి జిల్లా
పి. సచ్చీంద్రబాబు
సెల్: 9985666242


సూర్యపూజోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేద నారాయణ స్వామి
సూర్యపూజోత్సవమునకు
విచ్చేయుచున్న భక్తులకు, మా కస్టమర్లకు,
గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీరాజమాణిక్యం కుదువ వ్యాపారం
3-73, బజారు వీధి, జి.ఆర్. కాంప్లెక్స్
నాగలాపురం, తిరుపతి జిల్లా
జి. రాజమాణిక్యం
సెల్: 9100465991

సూర్యపూజోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేద నారాయణ స్వామి
సూర్యపూజోత్సవమునకు
విచ్చేయుచున్న భక్తులకు, మా కస్టమర్లకు,
గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
కుమరన్ కూల్‌డ్రింక్స్ షాపు
బజారువీధి, నాగలాపురం
శ్రీ గణేష్ బేకరి
Cell : 8919853042
డి.అరుణాచలం
నాగలాపురం

సూర్యపూజోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేద నారాయణ స్వామి
సూర్యపూజోత్సవమునకు
విచ్చేయుచున్న భక్తులకు, మా కస్టమర్లకు,
గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రకాష్ ఏజెన్సీస్
బజారు వీధి, నాగలాపురం,
తిరుపతి జిల్లా
యన్. జయప్రకాష్
సెల్: 9885258883

సూర్యపూజోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేద నారాయణ స్వామి
సూర్యపూజోత్సవమునకు
విచ్చేయుచున్న భక్తులకు, మా కస్టమర్లకు,
గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
నవయుగ ఫర్టిలైజర్
బజారు వీధి, నాగలాపురం
తిరుపతి జిల్లా
పి. ప్రకాష్ రావ్
టి. సుకుమార్
సెల్: 9885954069

సూర్యపూజోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేద నారాయణ స్వామి
సూర్యపూజోత్సవమునకు
విచ్చేయుచున్న భక్తులకు, మా కస్టమర్లకు,
గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
దొరబాబు జనరల్ స్టోర్స్
బజారు వీధి, నాగలాపురం
తిరుపతి జిల్లా
M. Prabhakar
M. Dorababu
సెల్: 9642665632


సూర్యపూజోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేద నారాయణ స్వామి
సూర్యపూజోత్సవమునకు
విచ్చేయుచున్న భక్తులకు, మా కస్టమర్లకు,
గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
జె. నరసింహులు స్టోర్స్
బజారు వీధి, నాగలాపురం,
తిరుపతి జిల్లా
జె. మనోహర్ శెట్టి
సెల్: 7893176311

సూర్యపూజోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేద నారాయణ స్వామి
సూర్యపూజోత్సవమునకు
విచ్చేయుచున్న భక్తులకు,
ప్రజాశక్తి పాఠకులకు, మా కస్టమర్లకు,
గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
S. V. HD DIGITAL స్టూడియో & వీడియో
బజారు వీధి, నాగలాపురం
తిరుపతి జిల్లా
Prop: V. Tagore ACF
సెల్: 9885504031, 9652114090

సూర్యపూజోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేద నారాయణ స్వామి
సూర్యపూజోత్సవమునకు
విచ్చేయుచున్న భక్తులకు, మా కస్టమర్లకు,
గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీవెంకటేశ్వర బ్యాకరీ- స్వీట్స్
బజారు వీధి, నాగలాపురం
తిరుపతి జిల్లా
ప్రొ॥ పి. మధన్
సెల్: 9966963937


సూర్యపూజోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేద నారాయణ స్వామి
సూర్యపూజోత్సవమునకు
విచ్చేయుచున్న భక్తులకు, మా కస్టమర్లకు,
గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
హరిక్రిష్ణ టీ స్టాల్
బజారు వీధి, నాగలాపురం
తిరుపతి జిల్లా
ప్రొ॥ హరిక్రిష్ణ
Cell : 9885564326

టీడీపీ విజయం.. భవిష్యత్తుకు శుభ సూచికం

ప్రజాశక్తి-గూడూరు: నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్‌కుమార్ ఆదేశాల మేరకు గూడూరు టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్, నారా చంద్ర బాబునాయుడు చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేసి ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. అనురాధ గెలుపొందడం చాలా ఆనందకరమని.. రాష్ట్రంలో బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, రాష్ట్ర బీసీ నాయకులు కాకి శ్రీనివాసులు, రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, నియోజకవర్గ బీసీ అధ్యక్షులు కందల బాలకష్ణ యాదవ్, పార్లమెంట్ బీసీ సభ్యులు కోకొల్లు మధుయాదవ్, పిల్లెల శ్రీనివాసులు, మురళీధర్, పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు జలీల్ అహ్మద్, క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు తాతపూడి ఇశ్రాయల్ కుమార్, నియోజకవర్గ బీసీ ప్రధాన కార్యదర్శి కస్తూరయ్య, మాజీ కౌన్సిలర్ వాటం బేటిశివకుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షులు సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -కోట: పట్టభద్రులు, శాసనసభ్యుల విభాగం శాసనమండలి ఎన్నికల్లో టీడీపీ విజయంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓటమికి కౌంట్‌డౌన్ మొదలైనట్టేనని తిరుపతి జిల్లా టీడీపీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు శాసనమండలి స్థానాలకు జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులపై టీడీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం, శాసనసభ్యులతో ఎన్నికయ్యే శాసనమండలి సభ్యుల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వైసీపీ అభ్యర్థుల కంటే అధిక ఓట్లతో శాసనమండలికి ఎన్నిక కావడం రాష్ట్ర భవిష్యత్తుకు శుభ సూచకమన్నారు. వైసీపీ ప్రభుత్వ 46 నెలల పాలనలో రాష్ట్రంలోని ఏ వర్గం సంతప్తిగా లేరని వివరించారు.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.యు.శ్రీహరి వైద్యసిబ్బందికి సూచించారు. శనివారం ఆయన భాకరాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని.. ఆరోగ్యశ్రీతో చికిత్స పొంది డిశ్చార్జి అయిన పేషెంట్లను గుర్తించి వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శశికళ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యర్రావారిపాలెం: మండలంలోని నెరబైలు, యర్రా వారిపాలెంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శనివారం డీఎంఅండ్‌హెచ్‌వో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నెరబైలు పీహెచ్‌సీలో ప్రసవించిన తల్లీబిడ్డ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వైఎస్సార్ బేబీ కిట్లును అందించారు. చింతగుంట పంచాయతీలో విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ కష్ణ చైతన్య, డాక్టర్ లీనాకుమారి, డాక్టర్ కళ్యాణ్ కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

తగిన విశ్రాంతితోనే మూర్ఛవ్యాధి దూరం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మద్యపానంతోపాటు తరచూ మందులు వాడకుండా తగిన విశ్రాంతితోనే మూర్ఛవ్యాధిని దూరం చేయొచ్చని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ అన్నారు. శనివారం పుత్తూరు మండలం పరమేశ్వరమంగళంలోని కేకేసీ హోమియోపతి కళాశాలలో మూర్ఛ వ్యాధిపై కళాశాల ఛైర్మన్ కుప్పయ్యశెట్టి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి స్విమ్స్ డైరెక్టర్ వెంగమ్మ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూర్ఛ వ్యాధి పలు కారణాలతో వచ్చే అవకాశాలు ఉన్నాయని..డ్రగ్స్ వాడకూడదని తెలిపారు. కార్యక్రమంలో కేకేసీ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరమళించిన మానవత్వం..!

దిక్కులేని మృతదేహాన్ని మోసిన ఎంపీడీవో వెంకట నారాయణ

ప్రజాశక్తి-తిరుపతి అర్బన్: తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట పంచాయతీ వినాయకనగర్‌లో నివాసం ఉంటున్న ఓ దళిత వ్యక్తి అనారోగ్యంతో శనివారం ఉదయం మరణించాడు. కళ్లు కనిపించని భార్య తన భర్త మృతితో దిక్కుతోచని స్థితిలో ఉండటంతో సమాచారం అందుకున్న తిరుపతి రూరల్ ఎంపీడీవో వెంకటనారాయణ ఇంటివద్దకు చేరుకొని దహనక్రియలకు అన్ని ఏర్పాట్లు చేయించారు. శ్మశానం వరకు పాడిని మోసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. దిక్కులేని వారికి అండగా నిలబడటం తన నైజమని.. ఎదుటివారు ఇబ్బందుల్లో ఉంటే ఆదుకోవడం చిన్నతనంలో తన తండ్రిని చూసి నేర్చుకున్నానని ఆయన తెలిపారు.

ఉత్తమ సేవలకు పురస్కారం

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు పట్టణంలో సిద్దు అలర్జీ ఊపిరితిత్తుల హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎన్.హరిప్రసాద్‌కు ప్రపంచ టీబీ వ్యాధి దినోత్సవం సందర్భంగా వ్యాధి నివారణలో ఉత్తమ సేవలు అందించినందుకు నెల్లూరు జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ వెంకట ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పెంచలయ్య చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కార అవార్డును అందుకున్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-గూడూరు రూరల్: రక్తదానం ప్రాణదానంతో సమానమని జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత చిరంజీవి యువత సభ్యులు తీగల చంద్రశేఖర్ తెలిపారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం రాంచరణ్ యువశక్తి మెగాబ్రదర్స్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానంపై మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. నాయకులు ఓంకార్, సూర్య, విష్ణు, అభిమానులు నాగార్జున, ఇంద్ర వర్ధన్, రాజు, సూర్య,అక్బర్, సాయి, శాంతన్, చిన్నా, సాయి, మోహన్, వసంత్, రూపేష్,మహేష్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో మరింత ఆరోగ్యం

ప్రజాశక్తి-కోట: చిరుధాన్యాలు నిత్యం తీసుకోవడంతో గర్భిణులు, బాలింతలు శారీరక బలాన్ని కలిగిఉంటారని ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ కవిత అన్నారు. ఈ సందర్భంగా శనివారం పోషణ పక్వాడ కార్యక్రమాల్లో భాగంగా కేశవరం అంగన్వాడీ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. చిరుధాన్యాలు ఆహారంలో ఎక్కువగా తీసుకోవడంతో మరింత శక్తి లభిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ షర్మిల, ఎమ్ఎల్‌హెచ్‌పీ ప్రసన్న, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

బాలాయపల్లి: పోషన్ పఖ్వాడా పేదలకు వరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రామేశ్వరి అన్నారు. శనివారం పఖ్వాడా వారోత్సవాలు వెంగమాంబపురం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్చకులకు గొడుగుల పంపిణీ

ప్రజాశక్తి-కోట: మండల కేంద్రంలో కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాలలోని 15 మంది అర్చకులు, పురోహితులకు శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ, శ్రీ షిరిడీ సాయి అక్షయ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఆవుల సుబ్బయ్య గొడుగులు, పాదరక్షలు పంపిణీ చేశారు. శ్రీ షిరిడీ సాయి అక్షయ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం రమణయ్య, దాత, విశ్రాంత ఉపాధ్యాయులు ఆవుల సుబ్బయ్య, సీతారామధార్మిక సేవా సంస్థ ప్రతినిధులు దీవి అనంతబాబు, నరేష్ శర్మ, రూపేష్ శర్మ, హేమంత్, నందకిషోర్, లోకేష్, విఘ్నేష్, రాజా, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరువణ్ణామలైకి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పౌర్ణమి సందర్భంగా పుత్తూరు డిపో నుంచి తమిళనాడులోని తిరు వణ్ణామలైకు పుత్తూరు, తిరుపతి ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు పుత్తూరు డిపో మేనేజర్ ప్రశాంతి తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీన పుత్తూరు నుంచి ఉదయం 11 గంటలకు, తిరుపతి నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు తిరు వణ్ణామలైకు, అక్కడ నుంచి తిరుపతికి ఉదయం 6 గంటలకు బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పల్లమాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: గత ఫిబ్రవరిలో జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షలో పల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న కిరణ్ తేజ, రూపశ్రీ , పవన్, చరణ్ తేజ ఉత్తమ మార్కులు సాధించి ఎంపికయ్యారు. కిరణ్ తేజ ఓపెన్ కేటగిరీలో 25వ ర్యాంకు సాధించాడు. పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ఎంపిక కావడంపై తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

గూడూరులో వీధికుక్కల పట్టివేత

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలో రెండో విడత కుక్కలకు స్టెరిలైజేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పట్టణ ప్రజలు సహకరించాలని గూడూరు మున్సిపల్ కమిషనర్ సాయినాథ్ విజ్ఞప్తి చేశారు. శనివారం గూడూరు పట్టణంలో మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని కు క్కలను పట్టుకుని వాటిని తిరుపతికి పంపేందుకు చర్యలు చేపట్టారు. కుక్కల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని ప్రజలు తమకు సమాచారం అందిస్తే వాటిని పట్టేందుకు చర్యలు చేపడుతామని కమిషనర్ తెలిపారు.

పాఠశాలల తనిఖీ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మండలంలోని గోపాలకష్ణాపురం, పిళ్లారిపట్టు, గేటుపుత్తూరు ఉన్నత పాఠశాలను శనివారం పుత్తూరు డీవైఈవో రఘురామయ్య శనివారం తనిఖీ చేశారు. రాగి జావా, మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో తిరుమలరాజు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనానికి వేలం

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు రెండో పట్టణంలోని సెబ్ స్టేషన్ ఆవరణలో ఓ ద్విచక్ర వాహనానికి శనివారం వేలం నిర్వహించారు. గూడూరు అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ కె జానకిరామ్ ఆధ్వర్యంలో వేలం చేపట్టారు. కార్యక్రమంలో సీఐ విజయ్ కుమార్, ఎస్సై శేషమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

పద్మశ్రీ గ్రహీత ఐజర్ డైరెక్టర్ గణేష్‌కు సన్మానం

ప్రజాశక్తి-క్యాంపస్: భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఇటీవల పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న తిరుపతి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య కెఎన్ గణేష్‌ను ఏబీఆర్ఎస్ఎం తరపున శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య వైవీ రామిరెడ్డి మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త, పరిపాలన దక్షత కలిగిన తిరుపతి ఐజర్ డైరెక్టర్ కె ఎన్ గణేష్ కి పద్మశ్రీ పురస్కారం ఎంపిక చేయడం ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి ఆచార్య రాజశేఖర్, డాక్టర్ ఎం.బాలాజీ, డాక్టర్ రంజని, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజ్ఞాన దీప్తి సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో విజ్ఞానదీప్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మెన్ గోవిందప్ప శ్రీనివాసులు, మెడియార్ కార్పోరేషన్ ఛైర్మెన్ బుల్లెట్ సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులు చక్కటి చదువుతో రాణించాలన్నారు. విజ్ఞాన దీప్తి విద్యా సంస్థలు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ చిత్తూరులో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రశంశా పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞానదీప్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరెస్పాండెంట్ నరేష్ చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాల పెంపునకు కృషి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాల పెంపునకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో డిస్ట్రిక్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డిఐఇపిసి) సమావేశం జిల్లా కలెక్టర్, ఛైర్మన్ అధ్యక్షతన పరిశ్రమల శాఖ అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు పెంపు నకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన లైసెన్స్ విధానాన్ని తీసుకు రావడం జరిగిందని, ఈ విధానంకు సంబంధించి పరిశ్రమ ల యజమానులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్, జిల్లా పరిశ్రమల మేనేజర్ చంద్రశేఖర్, వాణిజ్య పనుల శాఖ అధికారులు, సంక్షేమ శాఖ అధికారి మురుగేష్, జిల్లా అగ్నిమాపక అధికారి, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణారెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సుహానా సోని తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-వి.కోట: మహిళలు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధిం చగలుగుతారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత తెలిపారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం అంగన్వాడీల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అక్మల్, ఎంపీపీ తమీంఖాన్ పాల్గొన్నారు.

31న టీటీడీ ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-క్యాంపస్: టీటీడీ గోశాలలోని సుమారు 2 వేల గోవులు, పశువులకు బలవర్ధకమైన సమగ్ర దాణా అందించాలనే ఉద్దేశంతో గోశాలలో ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ నిర్మించామని జేఈవో సదా భార్గవి తెలిపారు. జేఈవో అధికారులతో కలసి శనివారం సాయంత్రం ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో సదా భార్గవి మాట్లాడుతూ రూ. 11 కోట్ల విరాళంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ నిర్మించినట్లు తెలిపారు. శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, అమెరికాకు చెందిన డ్యూ బయోటెక్ సంస్థ తో టీటీడీ ఎంఓయు కుదుర్చుకుందని ఆమె తెలిపారు. ఈ ప్లాంట్ ను మార్చి 31వ తేదీ టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఈవో ఏవీ ధర్మారెడ్డి ప్రారంభిస్తారని ఆమె తెలిపారు. పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పద్మనాభ రెడ్డి మాట్లాడుతూ టీటీడీ గోశాలలోని గోవులు ఇస్తున్న పాలలో ఉండాల్సినన్ని ప్రోటీన్లు లేవని చెప్పారు. ఈ విషయం తాము పరిశోధనల ద్వారా తెలుసుకుని టీటీడీ గోశాలలోని గోవులకు బలవర్ధకమైన సమగ్ర దాణా అందించాలని టీటీడీ కి సూచించామన్నారు. టీటీడీ సొంతంగా ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ నిర్మాణానికి ముందుకు రావడంతో ఎంఓయు కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాణా ఇవ్వడం ద్వారా గోవులు ఇస్తున్న పాలలో ప్రోటీన్ శాతం బాగా పెరగడంతో పాటు 10 నుంచి 15 శాతం ఎక్కువగా పాలు లభిస్తాయని అన్నారు. మార్చి 31వ తేదీ నుంచి ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ ద్వారా దాణా తయారీకి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ రెడ్డి, పశువైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రవి పాల్గొన్నారు.

టీటీడీ ఆయుర్వేద ఫార్మసీ నుంచి 314 నూతన ఉత్పత్తులు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : నరసింగాపురంలోని టీటీడీ ఆయుర్వేద ఫార్మసీ నుంచి 314 నూతన ఔషధాలు తయారు చేయడానికి కసరత్తు జరుగుతోందని జేఈవో సదా భార్గవి తెలిపారు. మొదటి విడతగా 10 రకాల ఔషధాలు తయారు చేయడానికి అత్యాధునిక యంత్రాలతో ఏర్పాటు చేసిన నూతన షెడ్‌ను మార్చి 31వ తేదీ ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు .జేఈవో అధికారులతో కలిసి శనివారం సాయంత్రం ఆయుర్వేద ఫార్మసీ విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సదా భార్గవి మాట్లాడుతూ రోగులకు, ఆధునిక వైద్యం అందించడానికి అదనంగా 314 రకాల ఔషధాలు తయారు చేయాలని యాజమాన్యం నిర్ణయించిందన్నారు. ఇందుకు అనుగుణంగా రూ.5 కోట్లతో ఫార్మసీని అభివృద్ధి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఫార్మసీలో ప్రస్తుతం 30 రకాల ఔషధాలను ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల 314 ఔషధాలకు ఫార్ములాలకు ఆయుష్ నుండి సర్టిఫికేషన్ లభించిందని చెప్పారు. ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీలో తయారయ్యే ఔషధాలు టీటీడీ ఆయుర్వేద ఆసుపత్రిలో రోగులకు అందించడంతో పాటు , ఆయుష్ మంత్రిత్వ శాఖ ద్వారా 50 శాతం ఔషధాలు ఉత్పత్తి వ్యయం చెల్లించేలా ప్రభుత్వానికి అందించేందుకు అనుమతి లభించిందని జేఈవో తెలిపారు. రెండవ, మూడవ విడతల్లో ఆయుర్వేద ఫార్మసీని మరింత అభివద్ధి చేయనున్నట్లు వివరించారు. అంతకుముందు జేఈవో నూతన యంత్రాల ఏర్పాటు, ఫార్మసీ ప్రాంగణంలో నిర్మించిన షెడ్లను పరిశీలించారు. 31వ తేదీ ప్రారంభించనున్న 10 రకాల ఉత్పత్తులకు అవసరమైన ముడి పదార్థాలతో పాటు ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి ఆర్ట్స్, సైన్ బోర్డులు, క్యాటలాగ్ తదితర అంశాలకు సంబంధించి జేఈవో అధికారులకు పలు సూచనలు చేశారు. చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఈలు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ, ఆయుర్వేద ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్ , ఫార్మసీ సాంకేతిక అధికారి డాక్టర్ నారపరెడ్డి, ఈఈ కృష్ణ, డిఈ సరస్వతి పాల్గొన్నారు.

రుయా చిన్నపిల్లల విభాగం భేష్ : డాక్టర్ ఆర్‌జి ఆనంద్

తిరుపతి సిటీ : రుయా ఆసుపత్రి చిన్న పిల్లల విభాగంలోని వివిధ విభాగాలను ఆకస్మిక తనిఖీ చేసి జాతీయ బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ ఆర్.జి ఆనంద్ సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం స్థానిక రుయా ఆస్పత్రిలోని చిన్న పిల్లల విభాగంలోని నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ వార్డును ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ చికిత్స పొందుతున్న పిల్లలకు అందుతున్న సేవలను వారి తల్లులను, డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక పరిజ్ఞానం కలిగిన చికిత్స విధానం, పరికరాలను పరిశీలించారు. అనంతరం జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ కింద ఏర్పాటు చేసిన వార్డులలో చికిత్స పొందుతున్న పోషకాహార లోపం గల పిల్లలు, ఎదుగుదల లేని పిల్లలకు అందిస్తున్న చికిత్స విభాగాన్ని సంబంధిత చిన్న పిల్లల ఆసుపత్రి హెచ్ ఓ డి డా. తిరుపతి రెడ్డి వారితో కలిసి పరిశీలించారు. వీరి వెంట రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగ మునీంద్రుడు, ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ పార్థ సారథి రెడ్డి, సి ఎస్ ఆర్ ఎంఓ లక్ష్మా నాయక్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య, పి ఆర్ ఓ కిరణ్ ఇతర వైద్యాధికారులు ఉన్నారు.

నేడు ఎల్వీఎం 3-ఎం3 రాకెట్ ప్రయోగం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుంచి మరో వాణిజ్యపరమైన రాకెట్ ప్రయోగానికి సర్వం సిద్ధమైంది. ఆదివారం ఉదయం 9 గంటలకు ఎల్వీఎం 3- ఎం 3 రాకెట్ ను ప్రయోగించనుంది. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి ఈ రాకెట్ ను ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ద్వారా యూకేకి చెందిన 36 ఉపగ్రహాలను ప్రయోగించనున్నారు. వన్ వెబ్ ఇండియా-2 మిషన్ ద్వారా కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల ప్రకారం ఇప్పటికే ఇస్రో 36 యూకే ఉపగ్రహాలను విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలో నిలపడం జరిగింది. ఇప్పుడు రెండోసారి మరో 36 ఉపగ్రహాలను భూమికి సమీప 450 కిలోమీటర్ల దూరంలోని లియో ఆర్బిటల్ వత్తాకారపు కక్ష్యలో ప్రవేశపెట్టబోతుంది. మొత్తం ఈ ఉపగ్రహాల బరువు 5805 కిలోల వరకు ఉంటుంది. ప్రయోగం అనంతరం ఈ రాకెట్ 20 నిమిషాల పాటు అంతరిక్షం వైపు ప్రయాణించిన అనంతరం 36 ఉపగ్రహాలను ఒకదాని తర్వాత ఒకదానిని కక్ష్యలోకి వదలడం జరుగుతుంది.ఎల్ వి ఎం 3- ఎం 3 రాకెట్ ఎత్తు 43.5 మీటర్లు.అయితే బరువు 643 టన్నుల వరకు ఉంటుంది.గత ఏడాది అక్టోబర్ 23 తేదీన ఇదే తరహాలో రాకెట్ ప్రయోగం ద్వారా 36 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టిన ఇస్రో అదే తరహా ఉత్సాహంతో ఇప్పుడు ఈ ప్రయోగ విజయానికి సన్న హాలు సిద్ధం చేస్తుంది.ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించిన 24.30 గంటల కౌంట్ డౌన్ ను శనివారం ఉదయం 8.30 గంటలకు ఇస్రో ప్రారంభించింది. సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ శనివారం అమ్మణ్ణి దర్శించుకొని పూజలు చేశారు. శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి ఆదివారం ఉదయం జరిగే ఎల్వీఎం3 -ఎం3 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ అమ్మణ్ణికి పూజలు చేశారు.

6న తుంబురుతీర్థ ముక్కోటికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-తిరుమల: తిరుమల శేషాచల అడవుల్లో ప్రముఖ తీర్థాల్లో ఒకటైన తుంబురు తీర్థముక్కోటికి ఏప్రిల్ 5, 6 తేదీల్లో విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విస్తత ఏర్పాట్లు చేపట్టాలని టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. అన్నమయ్య భవనంలో శనివారం ఈవో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తుంబురు తీర్థానికి ఏప్రిల్ 5న ఉదయం 6 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 6వ తేదీన ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తులను అనుమతించనున్నట్లు తెలిపారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అన్నప్రసాదాలు అందించాలని, అదేవిధంగా ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తులు భోజనం చేసేందుకు వీలుగా పాపానాశనం నుండి తాగునీటి కొళాయిలు, మార్గమధ్యంలో రోప్‌లు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా భక్తులకు ఇబ్బంది లేకుండా అవసరమైన సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కువ దూరం నడవాల్సింది వస్తుంది కావున గుండె సమస్యలు, స్థూలకాయం ఉన్నవారు తగిన జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకువెళ్లకుండా రేడియో అండ్ బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రకటనలు చేసేలా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. పోలీసుశాఖ, అటవీశాఖ, టిటిడి విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు సేవలందించేందుకు శ్రీవారి సేవకుల సేవలను వినియోగించుకోవాలన్నారు. సమీక్షలో ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్ కుమార్, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, ఏఎస్పీ మునిరామయ్య, డిప్యూటీ ఈవో రమేష్ బాబు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, విజివోలు బాలిరెడ్డి, గిరిధర్ రావు, డిఎఫ్ఓ శ్రీనివాస్, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి పాల్గొన్నారు.

మాజీ సైనికులకు గుర్తింపు కార్డులు

ప్రజాశక్తి-పుంగనూరు: నియోజకవర్గ పరిధిలోని మాజీ సైనికులకు, వారి కుటుంబ సభ్యులకు కలిపి గుర్తింపు కార్డులను జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్ విజయ శంకర్ రెడ్డి అందజేశారు. శనివారం పుంగనూరు మాజీ సైనికుల సంక్షేమ సంఘం భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సైనికుల సంక్షేమానికి సంబంధించి అన్ని రకాలుగా ముందుండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మాజీ సైనికులు అందరికీ ఇళ్ల స్థలాలు కావాలని వినతి పత్రం అందజేశారు. వారు దానిపై సానుకూలంగా స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అందరికీ ఇళ్ల పట్టాలు వచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కష్టప్ప, ఉపాధ్యక్షులు నానబాల మణి, కార్యదర్శి కదిరి శ్రీనివాసులు, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, గౌరవ సలహాదారులు నానబాల గణేష్, సైనిక సంక్షేమ కార్యాలయ వెల్ఫేర్ ఆర్గనైజర్ వినాయక రెడ్డి, మాజీ సైనిక సంక్షేమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

చిట్టిబాబుపై విమర్శలు తగదు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: గంగాధరనెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త భీమినేని చిట్టిబాబుని వైసీపీ నాయకుడు బట్టే సుబ్రహ్మణ్యం విమర్శలు చేయడం తగదని మండల టీడీపీ నాయకులు కిషన్ చంద్, చాణుక్య శనివారం అన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలలో ఎటువంటి వాస్తవం లేదని, ఎవరు స్క్రిప్ట్ రాస్తే ఎవరు చదువుతున్నారో మాకు బాగా తెలుసు అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధిని ప్రశ్నించే హక్కు ఓటర్లకు ఉంటుంది, అలాంటిది ఈ నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ అయిన చిట్టిబాబుకు, మంత్రి నారాయణస్వామిని విమర్శించే అర్హత లేదనడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో గంగయ్య, చంద్రబాబురెడ్డి, మారేపల్లి మురళి, జయచంద్ర పాల్గొన్నారు.

పకడ్బందీగా దూరవిద్య పరీక్షలు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-పుంగనూరు: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ దూర విద్యా పరీక్షలు పుంగనూరు హెచ్ఎం డిగ్రీ కళాశాలలో జరుగుతున్నాయని వాటిని పకడ్బందీగా నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ కుల్లాయప్ప శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పిజి మాస్ కాపీయింగ్ అనే వార్త ప్రజాశక్తి పత్రికలో ప్రచురితం కావడంతో యూనివర్సిటీ అధికారులు స్పందించి కళాశాలలో ప్రొఫెసర్ చంద్రయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తనిఖీల్లో కళాశాల కరస్పాండెంట్ జమాలుల్ల భాష, పరీక్ష కేంద్రం అబ్జర్వర్ సుజాత ఉన్నారు.

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: యుటిఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు జిల్లా కౌన్సిలర్ సరిత తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ మండల సమావేశం మండల గౌరవ అధ్యక్షులు ధనంజయరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు యుటిఎఫ్ ముందుం టుందన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ధనంజయ రాజు, మండల అధ్యక్షులుగా మొగిలయ్య, ప్రధాన కార్యదర్శిగా మోహన్ రెడ్డి, అసోసి యేటెడ్ ప్రెసిడెంట్ మహిళలు లత, అసోసియేట్ ప్రెసిడెంట్ పురుషులు జిలాని బాబా, కోశాధికారిగా బాలాజీ, మండల కార్యదర్శి యమునా, వెంకటరమణ, బాలాజీ, ఎంబి సురేష్, సోనీ శుహేల్తాన్ జిల్లా కౌన్సిలర్ గా, సరిత ధనుంజయ రాజులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎంపికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిత్యం పోరాటపటమని చేపడతామని ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు వెంటనే చెల్లించేందుకు గళం విప్పనున్నట్టు తెలిపారు. నూతన మండల కమిటీని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

పెద్దపంజాణి: మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం రాయల పేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. మండల యుటిఎఫ్ అధ్యక్షులుగా ఎం.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా టి. చెన్న కేశవులు, కోశాధికారిగా ఎ.రామచంద్ర ను ఎన్నుకున్నట్లు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, ఎం.వి రమణ, శ్రీనివాసులు రెడ్డి, గీత, రాజా, వేమచంద్రా రెడ్డి, గోపాల కష్ణ, కవిత, బాలాజీ, షబ్బీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: గంగాధరనెల్లూరు మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గంను డివిజన్ కన్వీనర్ రెడ్డప్ప నాయుడు ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. మండల యుటిఎఫ్ అధ్యక్షులుగా ఎం.రాజేంద్రన్, గౌరవ అధ్యక్షులుగా కె.సుబ్బరాయపిళ్ళై, ప్రధాన కార్యదర్శిగా ఎ.ముని కష్ణయ్య, అసోసియేటెడ్ అధ్యక్షులుగా డి.నాగరాజు, కె.గణేష్ కుమార్, కోశాధికారిగా ఎస్.భాను ప్రకాష్, మహిళా కన్వీనర్‌గా కె.శాంతి, కె.వి.శైలజ, జిల్లా కౌన్సిలర్లుగా ప్రతాప్ కుమార్, గోపి, రాజేంద్రన్, ధనంజయ, శాంతి, మండల కార్యదర్శిగా కె బాబూజి, పి.కే శవన్, కె. ప్రమీల, రంజిత్ కుమార్ లు ఎన్నికైనట్లు డివిజన్ కన్వీనర్ తెలిపారు.

ఏనుగుల స్వైర విహారం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని తార్లచెను వద్ద పంట పొలాల్లో శుక్రవారం రాత్రి 12 ఏనుగులు స్వైర విహారం చేశాయి. గౌనీతిమ్మినేపల్లికి చెందిన చెంగప్ప, కదిరప్ప రైతుల పొలాల్లో మార్కెట్‌కు తరలించాల్సిన దోసకాయ పంటను, 2 ఎకరాలలో రాగి పంటను తొక్కి నష్టం చేకూర్చినట్లు రైతులు వాపోయారు. అలాగే పంటనీటి సరఫరాకు వేసిన డ్రిప్ పరికరాలు ధ్వంసం చేశాయి. కడపనత్తంకు చెందిన మురళీస్వామి వేరుశెనగ పంటలోని డ్రిప్ పరికరాలు పాక్షికంగా డెబ్బతిన్నట్లు చెప్పారు. గౌనీతిమ్మినేపల్లి కి చెందిన జయరాం రైతు పొలంలో ఆవు లేగ దూడ ను ఏనుగులు తొక్కడంతో మతి చెందినట్లు ఆయన వాపోయారు. ఈ ఏనుగుల దాడుల వల్ల రైతన్నలకు సుమారు రూ.2 లక్షల నష్టం జరిగింది. ప్రభుత్వం మాకు ఆర్థికంగా పరిహారం చెల్లించాలని రైతులు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు కషి చేస్తున్నదని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పేర్కొన్నారు. మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 7.98 లక్షల మహిళా సంఘాలలోని 78.94 లక్షల అక్క చెల్లెమ్మలకు లబ్ది చేకూరేలా రూ.6,419.89 కోట్లు నేరుగా మహిళా సంఘాల పొదుపు ఖాతాలలో జమచేసే కార్యక్రమాన్ని శనివారం ఏలూరు జిల్లా దెందులూరు నుండి బటన్ నొక్కి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి శనివారం ప్రారంభించారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా జిల్లా స్థాయి కార్యక్రమం బి.ఆర్.అంబేద్కర్ భవన్ సమావేశ మందిరంలో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్ రెడ్డప్ప, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్‌లు విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మాత్యులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కరోనా ప్రబలిన రెండు సంవత్సరాలలో పేదలకు అండగా నిలిచి నవరత్నాల పథకాల ద్వారా ఆర్థిక లబ్ధిని చేకూర్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిదే అని తెలిపారు. సుదీర్ఘ పాదయాత్రలో

ప్రజల కష్టాలను చూసి ఎన్నికల మ్యానిఫెస్టోను ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్ లా భావించి ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికల హామీలను 98.5 శాతం అమలు చేసిన ఘనత జగన్ ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. సీఎం ఇచ్చిన మాట ప్రకారం అమ్మఒడి, వై.యస్.ఆర్ ఆసరా, రైతు భరోసా, జగనన్న చేయూత వంటి పథకాలను అమలు చేయడమే కాకుండా మాట ఇవ్వని కొత్త పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేయడంతో రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. చిత్తూరు ఎంపి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి మహిళల పక్షపాతి అని, ఎన్నికల పాదయాత్ర సమయంలో మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను మ్యానిఫెస్టో లో పొందుపరచి వాటిని అమలుపరచడంలో ముఖ్యమంత్రి నిరంతరం తపిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. చిత్తూరు నగర మేయర్ మాట్లాడుతూ తన ఎన్నికల పాదయాత్రలో పేద మహిళలు ఆర్థికంగా పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి వారికి ఇచ్చిన మాట ప్రకారం పథకాలను అమలు చేస్తున్నారన్నారు. డిఆర్ఓ ఎన్. రాజశేఖర్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ సురేష్, రాష్ట్ర ఎపిఎస్ఆర్‌టిసి వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి, ఎన్ఆర్ఈజి ఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ విశ్వనాథ్, చిత్తూరు నగర మేయర్ ఆముద, ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు, అధికారులు పాల్గొన్నారు.

సోమల: రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పథకం కింద స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళలకు రుణ మాఫీ కింద మండలంలో 908 మహిళా సంఘాలలోని 7706 మంది మహిళలకు రూ.7 కోట్ల వరకు లబ్ధి చేకూరినట్టు ఏపిఎం శివ శనివారం తెలిపారు. సీసీలు, సంఘమిత్రలు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మహిళా గ్రూపులకు మూడవ విడత నగదును ఎస్ హెచ్‌జి గ్రూపుల్లో జమ చేసినట్టు ఎపిఎం మీరాబాయి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 1502 గ్రూపుల్లో 14564 సభ్యులున్నారన్నారు. మూడవసారి రూ.17,15,22,000 వారి గ్రూపు ఖాతాలోకి జమ చేయనున్నట్టు, శనివారం నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు దశలవారీగా గ్రూపుల్లో నగదు జమ కానున్నదని తెలిపారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-రొంపిచెర్ల: మండలంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న 5 మంది విద్యార్థులు రిషిత, మహమ్మద్ హతీక్, సావీద్ బాషా, రామ్ చరణ్, ప్రసాద్ లు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ఎంఈఓ హసన్ బాషా శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు 8వ తరగతి నుండి ఇంటర్ వరకు ఏడాదికి రూ12 వేల చొప్పున ప్రతి ఏడాది ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు షీల్డ్‌లను అందించి అభినందించారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జయకుమార్, ఆదర్శ పాఠశాల స్కూల్ కమిటీ ఛైర్మన్ మల్లేపల్లి మీనాక్షి, ఉపాధ్యాయులు లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

సోమల: కందూరు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి కే మౌనిక ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపిక అయినట్టు ప్రధానోపాధ్యాయులు హరి నారాయణ రెడ్డి తెలిపారు.

వెదురుకుప్పం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న నలిపి రెడ్డి నవ్య నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు పి వెంకటరమణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నవ్యాను శనివారం అభినందించారు.

పోరాటయోధుడు గుంటూరు బాపనయ్య

ప్రజాశక్తి-పలమనేరు: అలుపెరుగని పోరాట యోధుడు గుంటూరు బాపనయ్య అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబులరాజు అన్నారు. శనివారం బాపనయ్య 45 వర్ధంతి పురస్కరించని పురస్కరించుకొని పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓబులరాజు మాట్లాడుతూ దళిత సామాజిక కులంలో పుట్టిన బాపనయ్య తన చిన్ననాటి నుండి అగ్రవర్ణ కుల దురాహంకారులకు గురై అనేక కష్టాలతో తన విద్యాభ్యాసం సాగించారన్నారు. ఈ కష్టాలను అధిగమించాలంటే ఎర్రజెండా పార్టీ సరైందన్నారు. ఆయన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా, మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేసి అసెంబ్లీలో దళిత సామాజిక వర్గాల సమస్యలు లేవనెత్తి సఫలీకతులయ్యారన్నారు. జీవితమంతా కష్టజీవులు, వ్యవసాయ కూలీలు, పేదల కోసం పని చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో వ్యవసాయ కార్మిక సంఘం పనిచేస్తుందని తెలిపారు. ముందుగా బాపనయ్య చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్, వ్యవసాయ కార్మిక సంఘం పలమనేరు, గంగవరం మండల కార్యదర్శులు పాకాల సుబ్రమణ్యం, గుర్రం సుబ్రమణ్యం, సీఐటీయూ టౌన్ అధ్యక్షులు గిరిధర్ గుప్తాలు పాల్గొన్నారు.

పాడి రైతులను ఆదుకోండి: టిడిపి

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: వేసవి తాపం రోజురోజుకి తీవ్రమవుతుండటంతో పాడి పరిశ్రమను ఆదుకోవాలని, అదేవిధంగా చనిపోయినటువంటి పశువులకి ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పశుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ గారిని కలిసి విన్నవించడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో సునందిని, క్షీరసాగరం, అనే పథకాల ద్వారా పాడి పరిశ్రమ అభివద్ధికి కషి చేసిందని అన్నారు. పాడి రైతులకి కేవలం ఒక రూపాయికి ఎండిగడ్డి, పచ్చి గడ్డి ఇవ్వడంతో పాటు ఉచితంగా దానా కూడా సరఫరా చేసి వేసవి తాపం నుండి పాడి రైతుల ఆదుకుందని అన్నారు. ప్రస్తుతం పాడి రైతులకి పసుపు దాన మరియు పచ్చి గడ్డి ,ఎండు గడ్డి అందుబాటులో లేకుండా తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటూ.. పశువులని కబేలాలకు తరలిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అనేక కారణాల చేత చనిపోయేటువంటి పశువులకి గతంలో భీమా సౌకర్యం కల్పించారని, ప్రస్తుతం ఒక రూపాయి కూడా బీమా అందని పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. ఒక ట్రాక్టర్ ఎండు గడ్డి 15000 రూపాయలు పెట్టి కొనుగోలు చేసే పరిస్థితి ఉందని అన్నారు. వేసవిలో పసుపు శిబిరాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న వెటర్నరీ డాక్టర్లు, ఏహెచ్ఎల్, గోపాలమిత్రులు గ్రామాల్లో పర్యటించి పశువులకు సేవలు అందించాలని కోరారు.

మహిళా సంఘాలతోనే సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-వి.కోట: మహిళలు సంఘాలుగా ఏర్పడినప్పుడే తమ సమస్యలను పరిష్కరించుకోగలుగుతారని జిల్లా ఐద్వా కన్వీనర్ భువనేశ్వరి తెలిపారు. స్థానిక అంబేద్కర్ నగర్‌లో శనివారం వారి ఆధ్వర్యంలో మహిళా కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల పట్ల వివక్షత తోపాటు వారికి సమస్యలు కూడా అధికంగా పెరుగుతున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు మహిళలు ధైర్యంగా ముందుకు రావాలన్నారు. చిన్న పిల్లల పట్ల అత్యాచారాలు, దాడులు అధికమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని ఎదుర్కొనేందుకు మహిళలందరూ ఏకమై సంఘాలుగా ఏర్పడి సమస్యలను ఎదుర్కొనేందుకు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. మండల ఐద్వా లీడర్ జీవిత, సిఐటియు మండల కార్యదర్శి అనిత, సభ్యులు రాధమ్మ, సింధు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

కొత్త ఆవిష్కరణలతో రాణించాలి

సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణకుమార్ పిలుపు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: సరికొత్త ఆవిష్కరణలతో ప్రజలకు ఉపయోగపడేలా మైక్రో బయాలజీ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని న్యాయసేవా సదన్ జిల్లా కార్య దర్శి సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మైక్రో బయాలజీపై స్థానిక సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన సెమినార్ శనివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో కరుణకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా సరికొత్త ఆవిష్కరణలు ప్రజల జీవన ప్రమాణాలు పెంపుకు ఎంతో దోహదపడ్డాయన్నారు. తెలుగు శాస్త్ర వేత్తలు కూడా అనేక ప్రయో

గాలు చేసి కొత్త విషయాలను కనుగొన్న విషయాన్ని మరిచిపోవద్దని సూచించారు. సున్నా కొనుగొన్న ఆర్యభట్టా భారతీయుడేనని ప్రపంచానికి సున్నా పరిచయం చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. చదువులు చెప్పిన గురువులకు, నీడ నిచ్చిన కళాశాలకు గుర్తింపు తీసుకొచ్చేలా ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులు రాణించాలని పిలుపునిచ్చారు. రెండు రోజులపాటు నిర్వహించిన సెమినార్‌కు సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాల మైక్రో బయాలజీ విభాగాధిపతి ఉషశ్రీ అధ్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, తెలుగు విభాగాధిపతి ఉషారాణి, ఆంగ్ల విభాగాధిపతి కిరణ్‌మై. జువాలజీ విభాగాధిపతి డక్టర్ రుక్మిణి, పలువురు అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.